# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 30-08-2016**

1969 ఉద్యమంలో పాల్గొని, పోలీస్ కాల్పుల్లో గాయపడిన హైదరాబాద్ నగరానికి చెందిన పగడాల పరంధామకు రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. 1969 ఏప్రిల్ 4న సికింద్రాబాద్ జనరల్ బజార్ లో జరిగిన పోలీస్ కాల్పుల్లో పరంధామ ఛాతీకి, కుడికాలుకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి అనారోగ్యంతో బాధపడతున్నాడు. కొడుకు కూడా ఈత కొడుతూ మరణించాడు. కూతురును పోషించుకుంటూ, కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రిని పరంధామ కలిసి తన పరిస్థితి వివరించారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రూ. 10 లక్షల సాయం ప్రకటించారు. వెంటనే ఈ నగదును అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**